**ఇరాన్ నుండి భారతీయ పౌరులను తరలించడానికి భారతదేశం ఆపరేషన్ సింధును ప్రారంభించింది (జూన్ 18, 2025)**

జూన్ 18, 2025

ఇరాన్ మరియు ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న సంఘర్షణ ఫలితంగా క్షీణించిన పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ఇరాన్‌లో భారతీయ పౌరుల రక్షణ మరియు భద్రత కోసం భారతదేశ ప్రభుత్వం గత కొన్ని రోజులుగా వివిధ చర్యలు చేపడుతుంది.

2. మొదటి దశగా, భారతీయ రాయబార కార్యాలయం ఉత్తర ఇరాన్ నుండి 110 భారతీయ విద్యార్థులను తరలించింది, 17 జూన్ 2025 న అర్మేనియా దేశానికి చేరడానికి వారికి సహకరించింది. ఇరాన్ మరియు అర్మేనియాలో మన దేశ మిషన్ల పర్యవేక్షణలో అర్మేనియన్ రాజధాని యెరెవాన్‌కు రోడ్డు ద్వారా విద్యార్థులు ప్రయాణించారు. ఆపరేషన్ సింధు యొక్క ప్రారంభ దశలలో భాగంగా ఈ విద్యార్థులు 18 జూన్ 2025 నాడు 1455 గంటలకు ప్రత్యేక విమానంలో యెరెవాన్ నుండి బయలుదేరారు మరియు 19 జూన్ 2025 తెల్లవారుజామున న్యూఢిల్లీకి చేరుకుంటారు.

3. తరలింపు ప్రక్రియను సులభతరం చేసేందుకు సహకారం అందించిన ఇరాన్ మరియు అర్మేనియా ప్రభుత్వాలకు భారతదేశం కృతజ్ఞతలు తెలుపుతుంది.

4. విదేశాలలో ఉన్న భారతీయ పౌరుల రక్షణ మరియు భద్రతకు భారతదేశం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది. కొనసాగుతున్న ఆపరేషన్‌లో భాగంగా, ఇరాన్‌లోని భారతీయ రాయబార కార్యాలయం ఆ దేశంలో పెద్ద సంఖ్యలో ఉన్న భారతీయులను ప్రతికూల పరిస్థితులు ఉన్న ప్రదేశాలు నుండి సురక్షితమైన ప్రదేశాలకు తరలించేందుకు మరియు ఆ తరువాత అందుబాటులో ఉన్న మరియు సాధ్యమైన మార్గాల ద్వారా అక్కడి నుండి తరలించేందుకు సహకరిస్తుంది.

5. ఇరాన్‌లోని భారతీయ పౌరులు టెహ్రాన్‌లోని భారతీయ ఎంబసీని వారి అత్యవసర హెల్ప్‌లైన్ ద్వారా మరియు న్యూఢిల్లీలో విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా ఏర్పాటు చెయ్యబడిన 24x7 కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవలసిందిగా సలహా ఇవ్వబడుతుంది.

6. టెహ్రాన్‌లో భారతదేశ ఎంబసీ యొక్క అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లు:

i. కాల్ కోసం: +98 9128109115, +98 9128109109

ii. వాట్సాప్ కోసం: +98 901044557, +98 9015993320, +91 8086871709

iii. బందర్ అబ్బాస్: +98 9177699036

iv. జహెదాన్: +98 9396356649

v. ఇమెయిల్- cons.tehran@mea.gov.in

న్యూ ఢిల్లీలో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా ఏర్పాటు చేయబడ్డ 24 X 7 కంట్రోల్ రూమ్ హెల్ప్‌లైన్ నంబర్లు:

800118797 (టోల్ ఫ్రీ), + 91-11-23012113, + 91-11-23014104, + 91-11-23017905

వాట్సాప్: +91-9968291988 ; ఇమెయిల్- situationroom@mea.gov.in

న్యూ ఢిల్లీ

జూన్ 18, 2025